ఆంధ్రభూమి వినోదవ్యాసావళి

ఆదివారం 28-1-1968

విప్లవ వీరుడు

అల్లూరి సీతారామరాజు

(రిపబ్లిక్ దినోత్సవ సంచిక తరువాయి)

సామ్రాజ్యవాదుల హస్తగతమైన మాతృదేశములో కుంగిపోవుచున్న తనతోడి మానవులను పురికొల్పి విప్లవమును లేవదీయుటకే సీతారామరాజు పాపికొండలందు తపము చేసి సిద్ధిడయ్యెను. పాపికొండల సమసరించి విశాలమైన యరణ్యములు గలవు. ప్రకృతి సంపదలతోపాటు ఈ అడవులందు పెద్దపులులు, ఎలుగుబంట్లు, ఏనుగులు మొదలైన మృగజంతువులుండును. వానితో పాటు పులిపాలు పికుగల దీరులు కూడా ఉందురు. వీరే అజాగరికులని విలువబడు కొయ్యారు. కోయలు హిందువులే యైనను వారి ఆచార వ్యవహారములు, వేడుకలు, వినోదములు. పండుగలు పల్కములు మనకు చిత్రముగా తోచును. స్త్రీలును, పురుషులును దృఢగాత్రులై యుందురు. వారెట్టి శాయకష్టమైనను చేయగలుదురు. వారధికముగా వ్వేలాడ్పియులు, నిర్మల హృదయులు కల్లకపటము లెరుగని ప్రాణులు వారు. దోపిడీ ధనికులవలె నమ్మించి, మోసము చేయువారు వారు. తాము నమ్మినవారికి తల తరిగి పీటవేసెదరు. నమ్మినవారి తలపండ్లు తరిగిపోవెదరు. వేటాడుటలో మక్కువ ఎక్కువ. వారి సాధనములు విల్లునమ్ములు, గండ్రగొడ్డండ్లు. కత్తులు, బల్లెములు మున్నగు ప్రాచీన ఆయుధములు. ఎల్లప్పుడును వారు ఆయుధపాణులై యుందురు. అడవిజంతువుల మాంసము, పట్టలేకి వాయగవర్యులు. కందమూలములు, పండ్లు, వెదురు, విత్తనము, ప్యాదులము వారికీయరణ్యములందు అవాయాసముగా లభించు ఆహార పదార్థములు కొలదిగ మోటు వ్యవసాయముచేసి పంటలు పండింతురు. కొందరికి పాపికొండలు కూడకద్దు. అతివృష్టి అనావృష్టులు లేక పంటలు పండెనా తమను మించిన శ్రీమంతులు లేరనుకొందురు. పంటలు పాడై పోయిన దేవునికి కోపము వచ్చినదని భయపడుదురు. పూరిగుడిసెలు వారికున్న భవ్యహర్మ్యములు. వెమిలి యీకెలు, రాగిపోగులు, ఇత్తడినత్తులు, జాటియాకు కమ్మలు వారి అభ్యాభరణములు: పూసలపేరులు నవరత్న హారములు. పూవె సుమపులతో, సహజ సౌందర్యముతో కండలుదేరిన అవయవములతో వారి అందచందములు కొట్టవచ్చినట్లుండును. ఈ మన్నెము ప్రాంతములందు మరేరియా (చలి) జ్వర మొక దేవతయై వీరవిహార మొనర్చుచుండును తేళ్ళు, పాములు, తరుగని పంపదలు. మంత్రములతో తమకు తెలిసిన ఔషధులతో రోగములు నొప్పులు కుదిరెనా వారి సంతోషమునకు అంతు లేదు. ఎల్లప్పుడు సంతోషరేఖలు వారి ముఖాలపై కానవడును.

అప్పుడు అచ్చట ఆటవికులతో అతనికి పరిచయములగలిగెను. వారు అతనికి సపర్యలు చేయుచు, తమ గురువుగా పెంచి అతనిని మన్నింపసాగిరి. బ్రిటీషువారు 1857 నాటి మన స్వాతంత్ర్య విప్లవమునణచిన విమ్మటదేశమందంతట వింతవింత శాసనములు వెలకొల్పినటులే ఈ మన్నెము ప్రాంతములందును కొన్ని కఠిన శాసనములు విధించిరి. మంచి యడవులు ప్రభుత్వ స్వాధీనమొనర్చుకొని పనికిరాని యడవులు, భూములు మాత్రము ఈ యాటవికుల కీయబడెను. దీనివలన జీవనాధారములు కలిగించిన వారి స్వేచ్ఛా స్వాతంత్ర్యము అడుగంటినవి. వారి హృదయము నీడవలె నెన్నంటినది. కడువునకు చాలక ప్రభుత్వటవులకు పోయిన చో కఠినదండనములు వర ప్రసాదములయ్యెడివి. మోటువారిని నాగరికులనుగా జేయు పదు ద్దేశముతో క్రైస్తవ మిషనరీలు పోలీసు సాయముతో మత ప్రచారమునకు పచ్చుచుండిరి. ధనదండములతో అజాగరికులను క్రైస్తవ మతములో చేర్చుకొనుచుండిరి. మీదుమిక్కిలి ప్రభుత్వము వారు పభ్వ ప్రాంతములందు జమీందారీ విధానమును ప్రవేశపెట్టినటులే ఆటవికులందును వారిలోవారికి తగవులేర్పరచుకుకుని, విడదీయుటకును ముఠాదారీ పద్ధతులను ప్రవేశపెట్టిరి. రైతులకును ముఠాదారులకును తగవులు తీర్చు అవ్యాజామరాగముతో ప్రభుత్వాన్యాయస్థానములస్థాపించి పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చినటుల న్యాయప్రదానము చేయుచుండిరి. అమాయకులగు ఆటవికులిట్లు కడగండ్లు పాలగుచున్న దురవస్థలో పాపికొండలందున్న ప్రజానీకపు అల్లూరి సీతారామరాజు వారి వారు కొనినాడు. వారు చేయునది లోకవ్యవహారము. ప్రభుత్వాధికారులు లంచమియ్యని వారి భూములను లాగుకొని తాము పర్యాటు చేసిన ముఠాదారులకు సంక్రమింపజేసి ధనము గడింపసాగారు. వండ్లు కోసినవారనియు కట్టె కొట్టినవారనియు, వెట్టి చేయలేదనియు యిలా ఏవేవో నేరములు మోపి అయారణ్యకులను తపస్సులు చారు, పోలీసువారు బాధలు పెట్టుచుండిరి. ఈ ప్రభుత్వాధికారులకు క్రైస్తవ మిషనరీలు తోడ్పడుచుండిరి. ముఠాదారులకును అరణ్యవాసులకును

నర్రా మాధవరావు

విభేదములు ఏర్పడి తగవులు ప్రబలుచుండెను. వారిపాదుకొనిన ప్రజాబంధువు అల్లూరి సీతారామరాజు మొదట ఒక సన్యాసిగా, తరువాత భూతభవిష్యము తెలిసిన మహామహుడుగా, విమ్మట రోగములు నొప్పులు కుదుర్చెడు వైద్యుడుగా, అవల రామభక్తిని ప్రబోధించిన మహాభక్తుడుగా, వెనక శాంతి సత్యములను ఋజుమార్గమును ప్రవచించిన ధర్మప్రతిష్ఠాపనాచార్యుడుగా, ఆ పైన లంచగొండి ప్రభుత్వోద్యోగుల బాధల నుండియు, క్రైస్తవ మిషనరీల కుట్రల నుండియు తప్పించు నాయకుడుగా, అటుపిమ్మట అన్నపానము లిడు ఆర్తత్రాణ పరాయణుడుగా సీతారామరాజు ఆ యాటవికుల హృదయస్థితుడయ్యెను. సీతారామరాజుకు పాపపండ్లు పుట్టతేనెలు శాకాన్నలిచ్చి వారు తమ భక్తిని చాటుకొనుచుండిరి. పాపికొండల మీద పశాంత వాతావరణమున్న సీతారామరాజునకేమియు బంధిత కలుగునోయని వారాతని నివాసమును కృష్ణదేవిపేటకు మార్చివిరి. కృష్ణదేవిపేటలో సీతారామరాజు నివాసముండు పట కుటీరభూమి మన్నెపు ప్రజలపాలిట పుణ్యతీర్థమయ్యెను. సీతారామరాజు ప్రతిదినము తన తప్పిప్పమాధి నుండి లేచిన విమ్మట ప్రజలకు సత్యధర్మములు ఈశ్వరప్రేమను బోధించెడివాడు. "విభజించి పరిపాలించు" బ్రిటిషుపాలాన్యవస్థ వంతమొందించుటకు అతడు వేంచాయతి రాజ్యస్థాపన మొనర్చెను ముఠాదారులు ప్రజలు తమ తమ తగవులు గ్రామ పంచాయతుల ద్వారా పరిష్కరించుకొనుచుండిరి. ప్రభుత్వమువారు ఊరకుండక ఆయారణ్యకులను తీవ్రంగా పీడింపసాగారు. ఈ పీడిత వర్గమంతయు సీతారామరాజు మరుగుజొచ్చుచుండెను ఒకొక్కప్పుడొచ్చారి మరియొకప్పుడు బుజ్జగించి ఇంకొప్పుడు తోచినసాయము చేసి సీతారామరాజు వారి వారుకొనుచుండెను. వేదల కడగండ్లు మితిమీరిన కొలది రామరాజు ఆలోచనలు పదు చెక్కినవి. వీరైనంత వరకు శాంతిమార్గముపదేశించి పాధ్యముకానప్పుడు విప్లవము ఉపదేశించి ప్రజలలో కార్యదీక్షను స్వాతంత్ర్య ప్రీతిని కలిగించెను. ధనికులు, దరిద్రులు. ప్రభువులు, పాలితులు. ఎక్కువవారు తక్కువవారు అనుభేదములు దుష్టప్రభుత్వములును, వారి తొత్తులు మ కలిగించినవనియు విశ్వమానవ సమానత్వము ఉపదేశించుచూ ఋజుమార్గ పర్తమల తోడ కార్యశూరులతోడను ఆదర్శ గ్రామ మొకటి నిర్మించ ప్రయత్నము చేస్తుండెను. ప్రభుత్వ అరణ్యములందు కానవలసిన కలపను, పండను తెచ్చుకొనుటకు వీదలను ప్రోత్సహించెను. జడిసిన వారు వీపులు దట్టి భయముడిపెను. ఆపదలందు దగుల్కొన్నవారి పాలిటికి ఆర్తత్రాణపరాయణుడయ్యెను.

సీతారామరాజు చర్యలు మెల్లి మెల్లిగా ప్రభుత్వమునకు తెలిసెను. కొందరు తుచ్చులు సీతారామరాజు చర్యలన్నిటికి అపార్థములు కల్పించిరి. పచ్చ ప్రభుత్వదాతనిని ఒక కంట గని పెట్టుచుండెను. తల్లియు, సోదరియును సీతారామరాజును వేరు మార్గమున బెట్టజూచిరి. కాని రాజు వినలేదు. తమ ప్రభుత్వమున కెరుబెట్టు చున్నాడను కొని ప్రభుత్వమువారు సీతారామరాజును నరసిపట్టమున నిర్బంధావాసమున నుంచిరి. పోలీసువారు నీడవలె వెన్నాడుచుండిరి. పులులవంటి అధికారులు సీతారామరాజు కెదురుపడినంతనే మెకాలై పోవుచుండిరి. ఆ బాలయోగి తేజము. వేషభాషలు, మహాత్మ్యము చుట్టివి. సీతారామరాజు పినతండ్రికి ఈ విషయము తెలిసి ఆతని స్నేహితుడొకనిచే సీతారామరాజు విద్రోహి కాడని అతని సమక్షమునందబడ లేదని పచ్చ జెప్పి. సవ్యాసియైన రాజుకు పైదిపుట్టియము గావుమున వ్యవసాయమునకు కొంత భూమి నిప్పించి అల్లుగట్టించి సంసారిగా చేసెను. కాని రాజు సంసారసాగరమందు ఉన్నటులే నటించుచూ తన పూర్వప్రయత్నములను గూఢముగా సాగించుచుండెను. తనకున్నదంతయు పేదలకు పంచిపెట్టుచూ వారి విశ్వాసమునకు పాత్రుడగుచూ ధైర్య సాహసములుగల యువకులను అనుచరులుగా చేర్పరచుకొనెను. రాష్ట్రమందు పోలీసువారికంటె బడకుండ శీఘ్రారణ్యములు, పల్లెలుదిరుగుచు పంచములు స్థాపించుచూ నిర్మాణ కార్యక్రమమునకును, యుద్ధశిక్షణము గరపుటకును సంసారయాత్రశాల నుపయోగించుకొనెను.

రాజుచర్యలకు రాజుతల్లి మరిదిగారగు రామకృష్ణ రాజుగారికోసైనను బుద్ధి చెప్పించెదనని భీమవరమునకు పోయెను. ఇది అదునుగానుగొని తాను చేపాలునకు బోవుచున్నానని ప్రభుత్వం వారికిజెప్పి రహస్యముగా పర్వాకిమిడియరణ్యములందు చేరుకొనెను మన దేశపుటడవులందు చెంచులు కోయెలు వలెనే పర్వాకిమిడియడవులందు పవరలు ఖాందలను వాటవికులు గలరు. అచ్చట గూడ తెల్లదొరలు వారిలో వారికి అంతఃకలహములు గల్పించి దమననీతిని ప్రదర్శించుచుండిరి. ఇచ్చట రాజువలెనే అచ్చట గోయాయి శ్రీరామరాజును మహానుభావుడు విప్లవధ్వజమెత్తెను. కాని అది విఫలమయ్యెను. రాజచటి పరిస్థితులను గమనించి నిరాశతోమరల గోదావరీ అరణ్యములు ప్రవేశించి రహస్యముగా తిరుగుచుండెను. మన్నెపు ప్రజలు అతన్ని కడుపులోపెట్టుకొని రహస్యముగాపాడిరి. పాస్లియస్ మరియు అతనితెలివాడుపంతానంపిళ్ళేల యరాచకములు మితిమీరెను. ప్రజలు తమకష్టములు ప్రభుత్వమువారికి మొరపెట్టుకొనిరి. కాని వారివేదనుమఱుగొనలేదు. ప్రజలందు అసంతృప్తి ఉద్రేకమును చెలరేగినవి. అందరును రాజు తేజమును, వారి పరాక్రమమును, ధైర్యమును, ప్రజాసేవనుగుర్తించి ఆ విప్లవ పంథములందు ప్రవ్యయముగా చేరిపోసాగారు. రాజు తయంకర ఆటవులందు రహస్యముగా తిరుగుచు మహావిప్లవమునకొక చక్కని వ్యవస్థను కల్పించాడు. విప్లవసంఘమునకు వాతడు సాయుధవర్గము నిరాయుధము అను రెండువర్గము లేర్పరచాడు. సాయుధవర్గము వారందరూ పభాతనాయుధ ప్రయోగములందుకుశలురు. వారికి సీతారామరాజు నవీనాయుధ ప్రయోగములందును గెరిల్లా యుద్ధములందును పావీణ్యము కలిగించెను. నిరాయుధవర్గమునున్న కర్షకులు కార్మికులు సమ్మెలుజరుపుటకును సమ్మెలగ పేయుటకును, సహాయనిరాకరణమునకు పనికివచ్చునట్లు రాజుశాసించాడు. కామునిస్థావరమునకు అదిపాయకుడై నమ్మినబంట్లను వీరశిఖామణులను ఉపనాయకులుగా నియమించి దళాధిపత్యములొసంగెను.

ఏకులమువారినిగానీ, ఏజాతివారినిగాని తన్ను విచారింపనిదే నంపరాదని హెచ్చరించరాదని శాసించాడు. ఎవరికెట్టి శిక్ష విధించవలెనో రాజే స్వయముగా నిర్ధరించెడివాడు. స్త్రీ, బాల, వృద్ధులెవ్వరైనను వారినిశాకరాదని శాసించెను తనయాజ్ఞ దాటకుండ కావలసిన కట్టుబాట్లు రాజు జాగరూకతతోచేసెను. ఇదియంతయు చాలారహస్యముగా జరుగుచుండెను. సీతారామరాజాయడవులయందులేదమనొని పాస్లియస్కర్షకులను కూలీలను తిరుతిరుగూ హింసించుచుండెను. ఒకమారు పాస్లియను కూలీలను స్త్రీ పురుషవిచక్షణలేక చెట్లకు విరిచికట్టి కొరడాలతోకొట్టించి వారి గుహ్యాంగములందు కారముచల్లించెను ఈ యవమానముతో ప్రజలెత్తురుడికి పోయినది. ప్రశాంతమూర్తియగు సీతారామరాజకనుల కెంపూరినది. విప్లవాగ్నికార్చిచ్చువలె ఎల్లయెడల వ్యాపించినది. గాము మల్లుదొర గాముగంటందొరలు కుడియెడమల అంగరక్షకులై ఉండగా విల్లుఅంబులు ధరించి విప్లవవీరులు వెనుకనడువ దుర్నిరీక్ష్య తేజోమూర్తియగురామరాజు రావణరాజ్యమీదికి శ్రీరామస్తంభ దునిధండు వెడలెనుచు ఇరువురి బలములును వనచారులే దుష్టశిక్షణము శిష్టరక్షణము అనుధ్యేయము, ఇరువురికి సమానులే.

ప్రవధముగా ఈ విప్లవసేన 1922లో విండ్లు, బాణములు, కత్తులు బల్లెములుధరించి 'చింతపల్లి' గామునకుపోయి పోలీసుసేషమను ముట్టడించారు. పోలీసువారు గడగడ వణికిపోయారు. రాజు ఒకకుర్చీలోకూర్చుండి అచ్చట ఎట్టిఆయుధములున్నవో ఇనప్పెట్టెరునడిగి తెలిసికొనెను. సీతారామరాజునకు కుడిఎడమ భుజములుగానున్న

(మిగతా 5వ పేజీలో)

భిక్షుకి

అమరశ్రీ

చిందింది. సాహసించి "ఒక టీ పటా" అన్నాను.

"ఒక స్పెషల్ టీ పటా" రెట్టించి అన్నాను.

ఇంకొకరూపుపోతే బస్సొస్తుంది. యింటికి వీరాతో చేరేది దూరంగా చెట్టుకింద పెలుక్కి చీకటి మధ్య వరిమంట ఎగిసిపోతోంది. చుట్టుచుట్టు చలి కాచుకునే పిల్లలు. మధ్య మధ్య మంటలో చితుకులు వేస్తున్నారు.

పదేళ్ళ పిల్లవాడు టీ తెచ్చాడు. వావెనాల చెట్టుమీద కూర్చున్నతన్ని ఏంకావాలన్నట్టుచూశాడు. ఎటోచూస్తున్నతను పిల్లాడిదిక్కు చూపు మరల్చాడు. "ఒక పేటు మురుకు".

అంతకన్నా ఏమీ మాటాడ లేదు.

పిల్లాడు గుడిసెలోకి వెళ్ళిపోయాడు టీ కాగుకు బయటికి చూశాను. గుడిసె వెనకాల్నించి చిన్న మాసిన పర్తుతప్ప ఇంకేమీఒంటిమీద లేనిమూడేళ కుర్రాడు వాదిక్కు వస్తున్నాడు. దుమ్ములో బాగా పొర్లినట్టున్నాడు. ఒంటిమీదంతా దుమ్ము పెరుకపోయింది.

హోటలు పిల్లాడు మురుకుపట్టుకొచ్చి వావెనాలతనికి అందించాడు. టీ చప్పరిస్తూ వెనకాల చూశాను. వావెనాల అతనికి ఎదురుగా ఎడంగా కెంచిచిరవ యిందాకటి కురాడు నిల్చుని అతనివైపే చూస్తున్నాడు. అతను తదేకంగా మరోవైపు చూడకుండా మురుకుతింటున్నాడు. కుర్రాడు గుటకమింగడం చూశాను.

"వాడి మనసులోహూడా మురుకు [illegible] వాడికి" అనిపించింది.

మురుకు తింటూ తింటూ మరోప్లేటు మురుకుతెమ్మన్నాడు. ఆకురాడుతదేకంగాఆతనిపై చేచూస్తున్నాడు. నోట్లో పెట్టుకోలోతున్న మురుకు జారి కింద పడింది. మురుకువైపు ఆశగాచూస్తున్న కురాడు చటుక్కున కిందికివంగి ముందుకుసాగి మట్టిలోపడ్డ మురుకుని తీసుకున్నాడు.

కింద దుమ్ములోపడ్డ పస్తువుని తిన కూడదని ఆరసిమనుషికి ఏం తెలుసు?

తొందరగా బస్సువస్తే బాగుండునని నినించింది. అక్కడ్నుంచి లేచి ముందుకు వెళ్ళిపోదామనిపించింది. కాని ఎటు వెళ్ళను? టీ డబ్బులిచ్చేసి అలాగే నిగచెట్టు కాలుస్తూ కూర్చున్నాను

ఏదో బస్సువచ్చింది. కాని నేనువెళ్ళవలసింది కాదు. ఎవరెవరో దిగారు. ఎవరెవరో బస్సు ఎక్కారు.

కిందపడిన మురుకు తీసుకుని మరోవైపు తిరిగి కొంచెం కుడిగా వెళ్ళాడు.

అవాలోచితంగా కుర్చీమీద కూర్చున్నతన్ని చూశాను. కుర్చీకింద కుక్క తన ముందుకాళ్లు జాపుకుని తలఆనించి పడుకుంది. కాళ్లతో తట్టాడు వెళ్ళి పొమ్మన్నట్టు. ఆ స్పర్శకి ఉలిక్కిపడింది. లేచినించుని ఒళ్ళు-విరుచుకుంది. తల వంచుకుని దూరంగా వెళ్ళి నిల్చింది. తెల్లగా మధ్య మధ్య నల మచ్చలున్న బొచ్చుకుక్కని చూస్తుండి పోయాను.

"మీ పాదాలట్టుకుంటాను బాబు! ఒక్కపైసా దానంచేయ్యండి బాబు! రెండురోజులున్నించి తిండిలేదు దొరా!" మనిషి మనిషిని అడుక్కుంటున్న భికుకి కనపడింది.

మనిషి వల్లగాపున్నా అందంగా ఉంది. ఆ అందానికి తగ్గట్టు కట్టుబొట్టు [illegible] కట్లు యవ్వనంగజారని ఒళ్ళు-మోకాళ్లకి జారెదుకిందగా కట్టుకున్న చిరిగి చితకలయిన చీర, అడుకుల జాకెట్టు మొరటుజారిపోయిన పదాలు ఏవాడూ సూదెలు జుట్టు.

భిక్షుకిగొంతు విదగా పే కుక్కగొంతుతూ వెళ్ళింది. భిక్షుకి కుక్కను కనుకుంది. అయినా తోకఆడిస్తూ అక్కడే నిల్చుంది.

"శ్రీనివాసులు!"

భిక్షుకి ఎవరినో పిలిచింది. ఎవరి కోసమో వెదుకుతోంది నిల్చున్నచోట.

ఎవరినో వెదుకుతున్న రూపుచక్కగా ఆపోయింది. ఆమెచూపు నిల్చిన వైపు చూశాను.

దూరంగా చిల్లరజనం తమపాటు తెచ్చుకున్న చద్దిఅన్నాన్ని మంటలో చల్చుకున్న రొట్టెల్ని తింటున్నారు. వాళ్ళ కిటడంగా కొంతదూరంలో కూర్చుడు నిల్చుని ఆశగా వాళ్ళవైపు చూస్తున్నాడు. అగుంపులోంచి ఒకడు లేచి పరుగెత్తుకుంటూవచ్చి హోటలులోంచి పేటు మురుకు పట్టుకపోయాడు. కురాడు వాళ్ళ మట్టూతిరుగుతున్నాడు అప్పుడప్పుడు.

భిక్షుకి తన చూపుని మరోవైపు మరల్చుకుని ఎవరినో డబ్బులడుగుతోంది.

"శ్రీనివాసులు,"

మళ్ళీ పిలిచింది.

గుంపు కూర్చున్నవైపు చూసింది.

గుంపు దగ్గరకాని గుంపుచుట్టు పట్టాని కురాడు కనబడ లేదు. భిక్షుకి దగ్గరగా నిల్చున్నకుక్క తోక ఆడించింది.

కుక్క మచూసి కనుకుంది.

భిక్షుకి ఎటో వెళ్ళి పోయింది.

నాలోకుతూహలం శ్రీనివాసులుని గురించి తెలుసుకునేటంత పెరిగింది.

"శ్రీనివాసులు ఎవరు?"

నా పక్కన అప్పుడే వచ్చికూర్చున్న తన్ని అడిగాను. "శ్రీనివాసుల్ని గురించా?" ఉండండి చెబుతాను. రెండేళ్ళ క్రితం వీడ్ని తీసుకుని తల్లి యిక్కడికి వచ్చింది. అంతకుముందు వాళ్ళు ఎక్కడుండేవారో ఏమో కెలియదు. మొగుడ్ని గురించి అడిగినప్పుడు [illegible]

(మిగతా 4వ పేజీలో)

"పంజాబ్ కేసరి"

లాలా లజపత్ రాయ్

లాలా లజపత్ రాయ్ 'పంజాబ్ కేసరి'గా దేశంలో యావన్మందికీ సుపరిచితుడు. ఆయన గొప్ప మానవతావాది. దేశభక్తుడు. ప్రసిద్ధ న్యాయకుడు స్వాతంత్ర్యానికి పూర్వం జాతికి మార్గదర్శకత్వం వహించిన బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్రపాల్, రాస్‌బిహారీ ఘోష్, గోఖలే, మోతీలాల్ నెహ్రూ తదితర న్యాయకాంగ్రేసరులకు ఆయన సమకాలీనుడు.

లజపత్ రాయ్, 1865వ సంవత్సరంలో పంజాబులోని జాగ్రాం అనే చిన్న పట్టణంలో బీద కుటుంబంలో జన్మించారు. 1885లో న్యాయవాద వృత్తి ప్రారంభించి అనతికాలంలోనే మంచి పేరు గడించారు. ఆయన ఆర్యసమాజ్ ప్రభావానికి లోనయ్యారు. ప్రాచీన పద్ధతిలో విద్యాబోధనను ప్రోత్సహించడంపట్ల అసక్తి చూపారు. రాజకీయాలలో ప్రవేశించడానికిపూర్వం జాతివివారణ, హరిజనోద్ధరణ రంగాలలో కృషిచేశారు.

లజపత్ రాయ్ 1988వ సంవత్సరంలో అలహాబాదులో భారత జాతీయ కాంగ్రెసు మహా సభకు హాజరైనప్పటి నుంచి దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు.

భారతదేశంలోని స్థితిగతులను గురించి యూరప్ ప్రజలకు వివరించి చెప్పే నిమిత్తం, భారత జాతీయ కాంగ్రెస్, 1905వ సంవత్సరంలో గోపాలకృష్ణ గోఖలేతోపాటుగా లజపత్ రాయ్‌ని కూడా యూరపుకు పంపించింది. తనమనస్సును బాధిస్తున్న భారత దేశానికి సంబంధించిన కొన్ని సమస్యలను పరిష్కరించడానికై లజపత్ రాయ్‌కి యీ అవకాశం బాగా తోడ్పడింది. విదేశీ పాలకులతో పోరాడడానికి స్వదేశీ ఉద్యమం చక్కని సాధనమని లాలాజీ భావించారు.

1907వ సంవత్సరంలో లాలా లజపత్ రాయ్‌ని మాండలేకు ప్రవాసం పంపారు. అయితే కొద్ది రోజులకే ఆయనను విడుదల చేయడం జరిగింది. ఆయనపై అప్రతిష్ఠకరమైన అపవాదులను ఆరోపించిన ఆంగ్ల పత్రిక ఆయనకు నష్టపరిహారం చెల్లించింది. ఆ డబ్బును ధర్మ సంస్థకు విశాలంగా ఇచ్చారు.

లాహోరులో పురపాలక సంఘాధ్యక్షుడుగా ఉన్నప్పుడు లాలాలజపత్ రాయ్ నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. తదనంతరం అమెరికా వెళ్ళి 6 సంవత్సరాలు ఉన్నారు. 19 0లో భారతదేశం తిరిగివచ్చిన లాలాజీ దేశంలోని రాజకీయ అశాంతిని పరికించి రాజకీయ సుడిగుండాలలో ప్రవేశించారు. దేశంలో ప్రముఖ కాంగ్రెసు నాయకులలో త్రి లాలాజీ అగ్రగణ్యులు. నిర్భయస్తుడు. కార్యవాది అయిన లజపతిరాయ్, సైమన్ కమీషన్ బహిష్కరణ ప్రదర్శనకు నాయకత్వం వహించి పోలీసు లాఠీఛార్జీలో తీవ్రంగా గాయపడినారు. పోలీసు అత్యాచారాన్ని ఖండిస్తూ "నన్ను కొట్టిన ప్రతిదెబ్బ భారత దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల శవపేటికపై వాటిన చీలలని" ఆయన ఆడిన పలికినలుకులు ప్రతిభారతీయుని హృదయంలో ప్రతిధ్వనిస్తుంటాయి.

1928 నవంబరు 17న లాలాలజపతిరాయ్ మరణించినప్పుడు. "భారత ఆకాశం నుండి ధ్రువతార రాలిపోయిందని" మహాత్మా గాంధీ పలికారు. లాలాజీ నిస్వార్థ సేవ చిరస్థాయిగానిలిచి ఉంటుంది.

కమనీయ కట్టడాలకు బలుదార్ల కల్పతరువు



దుర్గా బ్రాండు పోర్ట్‌లెండ్ సిమెంటు

కె.సి.పి బ్రాండు పోర్ట్‌లెండ్ సిమెంటు

ది ఆంధ్ర సిమెంటు కంపెనీ లిమిటెడ్
విజయవాడ

ది కె. సి. పి. లిమిటెడ్
[రామకృష్ణ సిమెంట్సు]
మాచెర్ల

జంటనగరాలలో స్టాకిస్టులు:

హైదరాబాద్: (1) బారెడి సిమెంటు స్టాకిస్టు, కైరతాబాద్; (2) యస్. రామకృష్ణయ్య అండ్ కో. సర్దార్ పటేల్ రోడ్; (3) హైదరాబాద్ కోఆపరేటివ్ సెంట్రల్ ట్రేడింగ్ సొసైటీ. బాంబ్లి రోడ్ (4) వడ్డె రాంబాబు. బారాయణగూడ (5) పి. యస్. రామచంద్రరావు. తిలక్ రోడ్ (6) యల్. పి. కుటుంబరావు. చిక్కడపల్లి (7 కె. విశ్వేశ్వరరావు. చార్ మినార్ చౌరస్తా, ముషీరాబాద్ (8) రాయల ఏజన్సీస్, హిమాయత్‌నగర్ (9) కె. యస్. మెహిందర్ సింగ్. ముక్తియార్ గంజ్ (10) ఉదయచంద్ర ట్రేడర్సు. బర్కత్‌పుర (11) పర్వతనేని త్యాగరాజు బర్కత్‌పుర (12) సీతారామ ట్రేడర్సు నారాయణగూడా; (13) సి. రామయ్య, కంట్రాక్టరు, గగన్‌మహాల్ రోడ్ (14) యం. మాణిక్యం అండ్ సన్స్. సిద్దియంబర్ బజార్. (15) సోమా సత్యయ్య అండ్ సన్సు. సిద్దియంబర్ బజార్ (16) సంగమేశ్వర ట్రేడింగ్ కంపెనీ C/0 శ్రీ వి. వీరేశం. సిద్దియంబర్ బజార్ ; (17) రిలయన్స్ హార్డువేర్ అండ్ యింజనీరింగ్ కం. అమజల్ గంజ్ : (18) జి. బాబూరావు. 16-7-240 అజంపురా: (19) శ్రీ స్టోవ్ సిండికేట్ ట్రూప్ బజార్ (20) రాజా హార్డువేర్ నిజాంషాహి రోడ్, (21) గణేష్ ట్రేడర్సు. దిల్‌కుష్ నగర్ బస్ స్టాండు దగ్గర.

సికింద్రాబాద్: (1) కె. ఆర్. చినాయ్ అండ్ కంపెనీ, 189 రాష్ట్రపతి రోడ్ (2) వి. బుగ్గయ్య 1408 జనరల్ బజార్ (3) శ్రీనివాస బిల్డింగ్ మెటీరియల్ సిండికేట్, సెంట్ మేరీస్ రోడ్

(NUKRIS)

వాటర్ రోలింగ్ షట్టర్స్

JUPITER



ROLLING SHUTTERS

హైదరాబాద్ -(ఆం.ప్ర)

లకు రు: 25/-వాయిదాలపైన
డర్ టాన్సిస్టర్
దండి. ఆల్ వరల్డ్
గ్యారంటీ 2స్పీకర్స్
పానీ మోడల్)

సంవత్సరాలు గ్యారంటీ ఈ రోజే
ఆర్డర్లు బుక్ చేయండి లేదా ఇండ్లో
ప్రాయండి: ఆర్డర్లు బుక్ చేయు
న ఏజంట్లు కావలెను.

KUMAR ELECTRONICS (D.S.)
P.B. No. 1368: DELHI-6.

లకు రు: 20/- వాయిదాల పైన
బి 6ప
ట్రాన్సిస్టర్
ండండి.
ర్ వరల్
ట్రాన్సిస్టర్స్
(జపాన్)
3సంవత్స
రగ్యారంటీ

రోజే ఇంగ్లీషులో మీ ఆర్డర్లు బుక్ చేయుండి
ంట్లుకూడా కావలెను

NATIONAL ENGG. CO (D.S.)
P.B. No. 1080, DELHI-6.

మీరు బలహీనత కలిగి ఉన్నారా!

బలము, ఉత్సాహము, యౌవనము పొందుటకు గాని, స్త్రీ పురుష సంబంధరహస్యముఖ సంకట వ్యాధుల గాని మీరు స్వయంగా వెంటనే డా
ఆర్ పుష్ (గవర్నమెంట్ రిజిస్టర్డ్)
రిని ఉదయం 9 మొ. 1 గంటవరకు
మ: కమొగి గంటలవరకు సంప్రదించండి
ముఖేర్: షాహి దవాఖానా
ట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఎదుట
గన్ ఫౌండ్రి. హైదరాబాద్ (ఆ.ప్ర.)
ఫోన్: నెం. 87518.
(B.A.P.)

హెచ్చరిక

మా విల్సుకెల్కరు శ్రీ కె.జయరామ
డ్డిని దుష్ప్రవర్తన కారణంగా సర్వీసు
ండి తీసివేసామని ఇందుకు సంబంధిం
న కారందరికి తెల్పడమైనది. కావున
మా తరపున వసిధమైన చందాలు పైన
పేర్కొన్న వ్యక్తికి చెల్లించకూడదని
రుతున్నాము. ఎవరైన చెల్లించేపక్షం
ట్టి వాటికి వారే బాధ్యులగుదురు.

యూనివర్సల్ చిట్ ఫండ్స్
సికింద్రాబాద్ - హైద్రాబాద్
చిక్కడపల్లి
(B.A.P.)

ప్రకటన

హైదరాబాద్-4. ఎ. పి. గార్డెన్స
గ్యామ్‌నగర్ లో 10-1-18/3 నంబ
ఏలోవున్న అంబేద్కర్ కోఆపరేటివ్
కాపింగ్ సొసైటి లిమిటెడ్. రిజిస్టర్డ్
కార్యాలయంకారుగ హైదరాబాద్
నగరం. టప్పాచబుత్రా (కార్వాన్)
కుల్యుమ్‌పురా గ్రామంలోవున్న తోట
సర్వేనంబరు 12/1. సుమారు 32,501
చదరపుగజముల స్థలమును, పైన
తెల్పిన తోటమధ్యలో వున్న స్మశాన
భూమి మినహాయించి. మహమ్మద్
తహవర్ అలీఖాన్, మహమ్మద్: అస్గర్
అలీఖాన్ మరియు మహమ్మద్ యూసఫ్
అలీఖాన్ గార్లమందు కొనుటకు విశ్వ
యించుకొని అగ్రిమెంటు ప్రాయగో
రెవదని ఇందుకు సంబంధించిన వారం
దరకు తెల్పనైనది పైన పేర్కొన్న
గార్డెన్ అమ్మకం విషయంలో ఎవరి
కైన వసిధమైన కాక్షుట్లు, అమ్మకం
మొదలగువాటిద్వారా హక్కు, అభ్యం
తరం, ఆక్షేపణవుండేయెడల ప్రకటన
తేదీనుండి వారంరోజులలోపు దిగువ
తెలిపినవారికి అందజేయవలెను.

హైదరాబాద్
28-1-1968

(కె. సుందరరావు)
పైనతెల్పిన సొసైటి కార్యదర్శి
(ఆర్ -5872)

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లో 1966-66 మధ్య కాలంలో పారిశ్రామికీకరణలో కూడా ఇతర రంగాలలో మాదిరిగానే చెప్పుకోదగిన అభివృద్ధి సాధించబడింది. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని విస్తృతపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలను నెలకొల్పడం ఇటువంటి చర్యలలో ఒకటి. పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలను స్థాపించడానికి యీ ప్రాంతాలు ఎంతగానో తోడ్పడతాయి. పరస్పరమైన ధరలకు బాగా అభివృద్ధి చెందిన ప్లాట్లను పారిశ్రామిక వేత్తలకు అందజేయడం జరుగుతున్నది. అందువల్ల పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పరిశ్రమలను ఏర్పాటుచేయడానికై వారిని ప్రోత్సహించినట్లవుతున్నది. జంట నగరాలలోనూ, విశాఖపట్నంలోనూ, విజయవాడలోనూ పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా యీ మూడు నగరాలలోనూ అభివృద్ధి ప్రాంతాలను సిద్ధం చేశారు.

హైద్రాబాదులోనూ, దాని పరిసరాలలోనూ 10,000 ఎకరాల భూమిని సేకరించి కేంద్రీకృత పరిశ్రమలకు అందజేస్తున్నారు. భారతభారీ విద్యుత్పరికరాల కర్మాగారం, నిజాంషుగర్ మండుల కర్మాగారం, హిందుస్తాన్ యంత్రపరికరాల కర్మాగారం, మరికొన్ని కేంద్ర పరిశ్రమలు ఏర్పాటుకావడంతో యీ ప్రాంతం పారిశ్రామిక కార్యకలాపాలతో కళకళలాడుతోంది.

దీనితోడు హైద్రాబాదు చుట్టూ సుమారు 6 000 నుంచి 8,000 ఎకరాల వరకు స్థలాన్ని సేకరించడం జరుగుతున్నది. చతుర్థప్రణాళికలో పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ స్థలాన్ని సేకరించి అభివృద్ధి పరుస్తున్నారు. ప్రయివేటు పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకుంటున్నారు. యూనియన్ కార్బైడ్, ఇండియన్ కెమికల్ ఇండస్ట్రీస్, వార్నర్ హిందుస్తాన్ (లి) వంటి ప్రయివేటు సంస్థలు ఈ ప్రాంతాలలో ప్లాట్లను తీసుకుని తమ కర్మాగారాల నిర్మాణానికి ముందుగా భవనములను నిర్మించాయి.

రేవు పట్టణము

విశాఖపట్నం వంటి రేవు పట్టణానికి గల అనేక రకాల ప్రయోజనాల దృష్ట్యా అక్కడ పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలను నెలకొల్పడానికై 2 500 ఎకరాలను సేకరించారు. అక్కడ అతి ప్రధానమైన ఎరువులు రసాయనికాల కర్మాగారం ఏర్పా [illegible] 800 ఎకరాలు [illegible] పైగా విజయవాడలో పరిశ్రమలు ఏర్పాటుకు కేటాయించారు. ప్రతి జిల్లా ప్రధాన కార్యాలయ స్థానంలోనూ యీ విధమైన అభివృద్ధి ప్రాంతాలను ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వం ఉద్దేశం ఇది ఆయా ప్రాంతాలలోని సాధన సంపత్తులు, వనరులు పారిశ్రామిక వేత్తలమీద ఆధారపడి ఉంటుంది.

20 కోట్ల సింథటిక్ మండుల కర్మాగారం, 35 కోట్ల భారత్ భారీ విద్యుత్పరికరాల కర్మాగారం. హిందూస్థాన్ పరికరాల కర్మాగారం నిర్మాణంలో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఇతర రాష్ట్రాలతో సమ ఉజ్జీ అనిపించుకోగలదు. రష్యా సహకారంతో నెలకొల్పబడిన సింథటిక్ కర్మాగారం పూర్తి ఉత్పత్తి స్థాయికి చేరుకున్నప్పుడు అది సల్ఫా గ్రూపుకు చెందిన 850 టన్నుల సింథటిక్ మండులను ఉత్పత్తి చేస్తుంది. గత పదాది ప్రారంభోత్సవం జరిగిన రామచంద్రపురం భారీ విద్యుత్పరికరాల కర్మాగారం సుమారు 800 మె.గా. ఉత్పత్తికి గలిగిన స్టీమ్ టర్బైన్లను, ఉడ్బ్ అల్టర్ నేటర్లను తయారు చేస్తుంది. అదిగాక కూలింగ్ వాటర్ పంపులు, ఎయిర్ మెట్ పంపులు మొదలైన వాటినికూడా ఉత్పత్తి చేస్తుంది.

యంత్రపరికరాలు

హెచ్. ఎం. టి. వారి అయిదవ యూనిట్ వివిధరకాల యంత్రపరికరాలను ఉత్పత్తిచేస్తున్నది. ప్రయివేటు రంగంలో రెండు పెద్దతరహా ఎరువుల కర్మాగారాలు-ఒకటి విశాఖపట్నంలోనూ, మరొకటి కొత్తగూడెంలోనూ ఏర్పాటవుతున్నాయి. ప్రాగాటూల్స్ కార్పొరేషన్, విశాఖలోని హిందుస్తాన్ ఓడరేవు, సింగరేణిగనులు గత పదేళ్ళలోనూ బాగాఅభివృద్ధి చెందాయి. వాటి ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. ద్వితీయ ప్రణాళికాంతంలో సింగరేణి గనుల విస్తరణకు ఆర్థికసహాయాన్ని ఇవ్వడమేగాక వాటాధనంలో పెట్టుబడి పెట్టడానికి కేంద్రప్రభుత్వం ముందుకు వచ్చింది. దీనిఫలితంగా రాష్ట్రంలోబొగ్గు ఉత్పత్తి తొలిప్రణాళిక ఆరంభంలో 12 లక్షల టన్నులుండగా అది ద్వితీయ ప్రణాళికాంతానికి 40లక్షల టన్నులకు పెరిగింది.

భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పదలచిన ఇతర కేంద్రరంగం కర్మాగారాలు - విశాఖలో రూ. 30 కోట్ల జీకుళుద్ధి కర్మాగారం, రూ. 14కోట్ల స్టీల్. పావిలెన్స్. ప్లేట్స్ కర్మాగారం. హైద్రాబాదులో రూ. 2కోట్ల యురేనియం ఆక్సయిడ్ కర్మాగారం. రూ. 2కోట్ల సిరామిక్ ఫ్యూయల్ ఫేబ్రికేషన్ కర్మాగారం. రూ. 4కోట్ల వివిధ కర్మాగారాలు వున్నాయి వీనికితోడు భారతప్రభుత్వం శిక్షణ కేంద్రాలను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నెలకొల్పింది. లఘు పరిశ్రమలు గృహపరిశ్రమలలో గ్రామీణ వృత్తి పనివారలకు శిక్షణ ఇవ్వడం. యీ వస్తువులను ఆ ప్రాంతాలలోని అవసరాన్ని అదుకు సేవిధంగా ఉత్పత్తి చేయడము వీటి ప్రధాన లక్ష్యం.

పారిశ్రామిక వాడలు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాలంలో ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలలో రూ. 138 05 లక్షల వ్యయంతో 18 పారిశ్రామిక వాడలు నెలకొల్పబడ్డాయి వీటికి భారత ప్రభుత్వ ఆర్థిక సహాయం లభించింది. తృతీయ ప్రణాళికలో మరో 10 పారిశ్రామిక వాడలు 14 ప్రభుత్వ సహాయంపొందిన పట్టియివేటు పారిశ్రామిక వాడలు. గ్రామీణ పారిశ్రామిక వాడలు ఒక సహకార పారిశ్రామికవాడ నెలకొల్పబడ్డాయి. వర్తమాన సంవత్సరంలో గుంటూరు జిల్లా నరసరావుపేటలోనూ. నల్గొండ జిల్లా మిర్యాలగూడాలోనూ గ్రామీణ పారిశ్రామిక ప్రాంతాలు పాకెట్లు కిందట రెండు ప్రభుత్వ సహాయం పొందే ప్రయివేటు పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయాలని ఉద్దేశించారు. దీనికి ప్రస్తుతం వున్న పారిశ్రామిక వాడల నివిలీ పనుల నిర్వహణకు 1967లో రూ. 18 లక్షలు కేటాయించారు.

1962-63 నుంచి నల్గొండ, అనంతపురం. నరసరావుపేటలలో మూడు గ్రామీణ పారిశ్రామిక పాకెట్లు పని చేస్తున్నాయి. వ్యవసాయకంగా వెనుకబడిన ప్రాంతాలలో పారిశ్రామిక కార్యకలాపాలను ప్రోత్సహించే ఉద్దేశంతో యీ పాకెట్లు పనిచేస్తున్నాయి.

చేతి పనులు

ఆంధ్రప్రదేశ్ సుందరమైన చేతిపనుల వస్తువులకు ప్రసిద్ధి. 1966-67 లో రూ. 6.18 లక్షలను ప్రణాళిక పథకాలకింద, రూ. 8.99 లక్షలను ప్రణాళికేతర పథకాలకింద కేటాయించారు. ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి, కళాకారుల శిక్షణకు, సమిష్టి ప్రయోజనకరమైన కేంద్రాలను నిర్మించడానికి, డిజైను, అభివృద్ధి పనులకు, ప్రకటనలకు యీ కేటాయింపు నుండి వెచ్చిస్తారు. చేతిపనులు సహకార సంఘాలలోనూ, యీ శాఖకు సంబంధించిన యూనిట్లలోనూ ఇంచుమించు మూడువేల మంది కళాకారులుపనిచేస్తున్నారు. వీరు తయారుచేసే కళాఖండాలను అమ్మేందుకు పదుడిపార్టుమెంటల్ ఎంపోరియమ్లున్నాయి. 1966-67 లో రూ. 16 లక్షల వరకు అమ్మకం జరిగింది. ఇటీవల కొత్తడిల్లీలో ఒక సేల్సు ఎంపోరియంను ప్రారంభించడం జరిగింది.

చర్మాన్ని శుద్ధిచేసి తద్వారా వివిధ వస్తువులను తయారుచేసే పరిశ్రమను అభివృద్ధిపరిచే ఉద్దేశ్యంతో చతుర్థ ప్రణాళిక కాలంలో రూ. 60.000 లక్షలు కేటాయించారు. చర్మ విషయాల సలహామండలి సూచనల మేరకు పథకాలను అమలు పరుస్తున్నారు. హైదరాబాదులోని మోడల్ లెదర్ గూడ్స్ మ్యాన్యుఫాక్చరింగ్ యూనిట్ వంటి ప్రభుత్వ అజమాయిషీలోని వాణిజ్య యూనిట్లు తోలు వస్తువులను తయారు చేస్తున్నాయి. గుంటూరులోని మోడల్ టేనరీ హైదరాబాదులోని టేనరీస్ చర్మాన్ని శుద్ధిచేస్తున్నాయి.

పారిశ్రామిక సహకార సంఘాలు

కళాభిరుచిగల వ్యక్తులకు శిక్షణ ఇచ్చేందుకు, పారిశ్రామిక సహకార సంఘాలకు మేనేజిమెంటు సహాయాన్ని అందించేందుకు, సహాయక గ్రాంటులు, ఋణాల రూపంలో ఆర్థిక సహాయాన్ని ఇచ్చేందుకూ. పనిచేసేందుకు ఏర్పాటు అందజేసేందుకు పంబంధించినపథకాలకు గాను 1967-68లో రూ. 0.98 లక్షలు కేటాయించడం జరిగింది. స్వర్ణకారుల పునరావాసపథకంకింద కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి ఋణాలనుఇస్తున్నది ఇంతవరకు 3,965 మంది సభ్యులుగల 166 సహకార సంఘాలకు, 8 652 మంది సభ్యులుగల 989 పాట్నర్ షిప్ సంస్థలకు 6 107 మంది వ్యక్తులకు మొత్తం రూ. 108 52 లక్షల ఋణాన్ని మంజూరు చేయడంజరిగింది.

ఋణాల పంపిణీ పమాళ్ళను జిల్లా పరిషత్తులకు అప్పగించారు. స్వర్ణకారుల పిల్లలకు పారంపరిక శిక్షణ ఇచ్చే పథకంకింద 220 మందికి శిక్షణ ఇచ్చారు. వీరికిగాను రూ. 1,40లక్షలు స్టైపెండు కింద హెచ్చించారు దీనివలన 60 శాతం ఖర్చును భారత ప్రభుత్వం గ్రాంటుగా మంజూరు చేస్తున్నది.

సమాజవికాస కార్యక్రమం కింద అనేక శిక్షణకేంద్రాలు నెలకొల్పబడ్డాయి. ఈ కేంద్రాలలోని వృత్తిపని కళాకారులకు ఆధునికయంత్రాలు, పరికరాలు, అందజేసి, తద్వారా వారు శక్తిసామర్థ్యాలను పెరుగువరచుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తున్నారు. పై పెచ్చు ఎక్కువవేతనాలను సంపాదించుకునే అవకాశాన్నికూడా ఇందు మూలంగా కల్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోగల యీ కేంద్రాలలో మొత్తం 5.682 నుండి. 1966-67లో శిక్షణ పూర్తిచేశారు. మరో 800 మంది శిక్షణ పొందుతున్నారు. శిక్షణకాలంలో 1966 67వ సంవత్సరంలో వీరు9,274 రూ పాయల విలువగల వస్తువులను తయారుచేశారు. రూ. 6,906ల విలువగల వస్తువుల అమ్మకం జరిగింది.

చైనా అణ్వాయుధ నిర్మాణ రహస్యం

మావో రచనల అధ్యయనం కోసం దేశమంతటా పాఠశాలలు, బోధనా తరగతులు ప్రారంభించాలనేగాక, అణ్వాయుధ తయారీలో "పెద్ద గంతు" వేయాలనికూడా అక్టోబరు మధ్యలో పెకింగ్‌లో పెద్ద ఆందోళన లేవదీయబడింది. పైకి ఈ రెండు ఉద్యమాలూ వేరువేరుగా కనబడవచ్చు. కాని వాస్తవానికి ఈ రెండిటికి సన్నిహితమైన సంబంధం వుంది. అవి రెండూ ఒకదానొకటి సహాయకమైనవి. ఈ రెండు ఉద్యమాలుకూడ, ప్రజలలో మూఢాచారాన్ని, మితిమీరిన జాతీయ దురహంకారాన్ని రెచ్చగొట్టాలనే తహ తహను తెలియజేస్తున్నాయనడం నిస్సందేహం. అక్టోబరు నెలలో పెకింగ్ రేడియోచేసిన ప్రసారాలను, ప్రముఖ చైనా పత్రికలు ప్రచురించిన కొన్ని వ్యాసాలను చూస్తే మనకు అభిప్రాయం కలగక మానదు.

ఆర్థికంగా వెనుకబడినదేశమైన చైనాకు శాస్త్రీయమైన పాలనం గు, శాంతికాల పరిశ్రమల అభివృద్ధి వ్యవసాయాభివృద్ధి అవసరం. కాని పెకింగ్ వాయకులుమాత్రం తమ వనరులలో ఎక్కువభాగం అణ్వాయుధాల తయారికి వినియోగించదలచారు. అణుబాంబును తయారుచేయడంతోపాటు జీవితావసరాలనుహితం కాగాగల చేయవలసివుంటుందని చైనాదేశాంగమంత్రి చెన్ యి ఒకపారిచెప్పాడు. ఇప్పుడు ఆవిధానమే అమలుజరుపబడుతోంది. మావో రచనల అధ్యయనంతోపాటు ప్రత్యేకపాఠశాలలు. తరగతులు నడపాలనడంలో జీవన ప్రమాణాలను తగ్గించుకోవాలనే సిద్ధాంతాన్ని బోధించడంకూడా ఒక ఆశయం.

ఎవరిని బెదిరించడానికి?

పెకింగ్ వాయకులకు అణుబాంబులు, క్షిపణులు ఎందుకు? దీనికి చైనా ప్రచారకులు పాడిందేపాటగా చెప్పేసమాధానం సామ్రాజ్యవాదులను "గజగజలాడించడానికి" స్వాతంత్ర్యంకోసం పోరాడే ప్రజలకు "సహాయం" చేయడానికిఅని. కాని సింకియాంగ్‌లో పేల్చబడిన అణ్వాయుధాన్ని చూసి సామ్రాజ్యవాదులు భయపడలేదు. చైనాకు ఎక్కువదూరం ప్రయాణించగల బాంబరు విమానాలుగాని, ఖండాంతర క్షిపణులుగాని లేవని, అణుబాంబును పేల్చడంకంటె వాటిని నిర్మించడంఇంకా ఎక్కువ కష్టమని "మ్యాయార్క్ టైమ్స్" పత్రికప్రకటించింది. చైనా చేతులలో హైడ్రోజన్ బాంబు వున్నప్పటికీ కూడ అది అమెరికాను సవాలు చేయజాలదు"అని ఆపత్రిక పేర్కొంది. అదే సమయంలో చైనా అణ్వాయుధ తయారీనిచూసి చాలా ఆసియా దేశాలు, అందులో ప్రత్యేకించి చైనా పక్కనవున్న బిక్కు పరిహద్దులలోవున్న దేశాలు ఆందోళన చెందుతున్నాయి. మావో ముఖాయకులు అనుపరించే రాజ్యవిస్తరణ ధోరణినిబట్టిచూస్తే వారికా భయం కలగడం సహజమే. చైనాలో ప్రచురింపబడిన కొన్ని దేశపటాలలో కొరియా. వియత్‌నామ్, లాయ్‌లాండ్, కంబోడియా, మలేషియా, లావోస్ లాంటి దేశాలు "చైనాభూభాగాలు"గా చూపబడ్డాయి, స్వతంత్ర సర్వం సహాధికార దేశాలుగా వున్న అవన్నీ చైనానుంచి "లాగుకొనబడినవే" అని చైనా చరిత్రకారులు వాదిస్తున్నారు. మరోలా చెప్పాలంటే పెకింగ్ ప్రభుత్వం కొన్ని ఆసియా దేశాలను చైనా రాష్ట్రాలుగానే పరిగణించదలచిందన్నమాట. "సాంస్కృతిక విప్లవము"లో మావో భార్య అయిన చియాంగ్ చింగ్ లాంటి కొందరు "సరిహద్దు యుద్ధాలకు సంసిద్ధం కావాలి" అని విజ్ఞప్తులు చేశారు. దానికితోడు జపానులో ఇటీవలనే ప్రదర్శింపబడిన ఒక చలన చిత్రంలో జపాన్‌జపాన్ యుద్ధంలో అయుధాలనువాడుగోసేసే తర్ఫీదు దృశ్యాలు చూపబడ్డాయి. అని కూడా చైనా పరిహద్దు దేశాల వారికి ఆందోళన కలిగించకమానవు.

ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం

అణ్వాయుధాల తయారీకి చైనాలో జరిగే ప్రయత్నాలు అనేక ఆసియా దేశాలవారికిఆందోళనకలిగించడానికారణం ఆదేశాల విషయంలో చైనా వస్తుత వాయకులు బహిరంగంగా అనుసరించే వ్యతిరేకవిధానమే. ఆసియాలోవిశాలమైన స్వతంత్రదేశాల అంతరంగిక వ్యవహారాలలో చైనా జోక్యం కలిగించుకుంటోంది. ఈ జోక్యం రౌడీచర్యలాగవుంది. జోక్యంతోపాటు బెదిరింపులు కూడా చేయబడుతున్నాయి. ఇతరులకు గుణపాఠం చెప్పాలనే పెకింగ్ వాయకుల వాదనయొక్క పర్యవసానం ఏమిటో బర్మా, సింహళం, నేపాల్, కెన్యా, టునీషియా దేశాలు చవిచూశాయి. మావోఆజ్ఞలకు పేపరతగానూ సర్వకాల సర్వావస్థలలోనూ బద్ధులై వుండాలనే భావంలో చైనా సైనికులకు, యువకులకు నేడు ఇవ్వబడుతూన్న తర్ఫీదుదృష్ట్యాచూస్తే పెకింగ్ వాయకుల వాదనలు మరింత ప్రమాదకరమైనవి. యంత్రపుమనుషులుగా తయారు చేయబడుతూన్న ఆ సైనికులు, యువకులు ఎలాంటి దుందుడుకు చర్యకైనా ఉపయోగపడతారు,

చైనాలో పేల్చబడే అణుబాంబులకు హైడ్రోజన్ బాంబులకు ఇతరదేశాల ప్రజలెవరూ వ్యతిరేకంగా మాట్లాడడం లేదు. వారు వాటిని ఖండించుచున్నారు. అంతేగాక మావో ముఖాకు పట్టుకున్న ఆ అణ్వాయుధ జ్వరాన్ని సామ్రాజ్య వాదులు. నయావలసవాదులు తమ స్వప్రయోజనాలకు బాగా ఉపయోగించుకుంటున్నారు. చైనా నుండి వచ్చే అణ్వాయుధ దాడికి రక్షణ కల్పించడమనే నెపంతో కొన్ని స్వతంత్ర ఆసియా దేశాలను వారు తమ ఆదుపాజ్ఞలకిందికి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

ఈ "ఘనత" ఎవరిది?

చైనాలో తయారు చేయబడిన అణుబాంబు మావో వున్న కాలంలోనిమంత్రులతో తయారు కాలేదు. పశ్చిమపెట్టుబడిదారీ దేశాలు బహిరంగంగా చేసిన సహాయం మూలంగానే అది తయారైంది. లోగడ అమెరికాకు వలపోయి ఇప్పుడు తిరిగి తమ స్వదేశానికి వచ్చిన శాస్త్రీయులే నేడు చైనాలో ఈ రంగంలో నిపుణులుగా వున్నారనిఎస్సోసియేటెడ్ వార్తా సంస్థ తెలియజేస్తోంది. డాక్టర్ చావోమంగ్-యాంగ్ అమెరికన్ అణుబాంబు తయారీ కార్యకలాపాలలోపాల్గొన్న మనిషి. చీనహుయ్ సేన్ లోగడ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో క్షిపణులపైన. అణ్వాయుధాలను విసిరే ఇతర పాదాలపైన ప్రత్యేక కృషి సల్పిన శాస్త్రజ్ఞుడు. ఇప్పుడు వారిరువురూ చైనాలో అణ్వస్త్రాల ఉత్పత్తి కార్యక్రమానికి వాయకత్వం వహిస్తున్నారు.

"అమెరికాలోనూ, యూరప్‌లో మనిదద్య నశ్యనిచివచ్చిన నిపుణుల సహాయం లేకపోతే చైనా అణ్వాయుధాలను నిర్మించడానికి ఇంకా ఎక్కువ కాలం పట్టేవు డేది" అని ఎస్సోసియేటెడ్ వార్తా సంస్థ రాసింది.

చైనా అణ్వాయుధ నిర్మాణాన్ని అభివృద్ధిచేయడానికి పశ్చిమజర్మన్ కంపెనీలు కొన్ని తోడ్పడ్డాయని అందుకోసం జాత్యహంకార తత్వానికి నిలయమైన దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌లోని ప్రాంతాలు ఉపయోగించుకోబడ్డాయని పశ్చిమజర్మన్ పత్రికలు రాస్తున్నాయి. పెకింగ్ బాంబింగ్ పరీక్షలమధ్యనూ. పెకింగ్ బాంబ్ మధ్యనూ అత్యున్నత స్థాయిలో జరిగిన రహస్య ఒడంబడికలపై ఈసహాయాలు జరిగి వుండవచ్చు. చైనాలోనేగాక విదేశాలలోకూడా తన పెత్తనాన్ని నెలకొల్పుకోవడానికి తాపత్రయపడుతూన్న మావో ముఖాదేనికైనా పద్ధపడుతోంది

హనీవ్ హువా వార్తాసంస్థ చెప్పుకుంటున్నట్లుగా చైనాఅణ్వాయుధ ఉత్పత్తి ఏ విధంగానూ "ప్రపంచమంతటా మారుమోగుతూన్న విజయ తూర్యం" కాదు. అంతర్జాతీయ రంగంలో చైనా పరువు ప్రతిష్టలనే అది దెబ్బకొడుతోంది. చైనా ప్రజారిపబ్లిక్ ఉద్దేశాలపై అది సందేహాలు కలుగజేస్తోంది. అవిధంగా ఆసియాలోని పరిస్థితిని ఉద్రిక్తపరుస్తోంది. రాజ్యవిస్తరణ కాంక్షకు తావిచ్చే దురభిమానపూనుకుట, బలప్రయోగాన్ని సమర్థించే సిద్ధాంతమూ, ప్రజలమధ్యనూ కుమ్ములాడిగా వాళనంచేసే పాధాలు నేడు ప్రజాదరణను పొందజాలవు.

మన వాణిజ్య పంటలు

ఆంధ్రప్రదేశ్‌లో సాధారణంగా 2 40 లక్షల ఎకరాల విస్తీర్ణంలో చెరకు పండిస్తారు. దేశీయ దాదాపు 70.00 లక్షల టన్నులచెరకుగడ వుత్పత్తి అవుతుంది. 8 5 లక్షల టన్నుల జెలం వుత్పత్తిఅవుతుంది. రాష్ట్రంలో 19 చక్కెరఫ్యాక్టరీలున్నాయి. ఇవి సగటు సుమారు 8 00 లక్షలటన్నుల చక్కెర వుత్పత్తిచేస్తాయి. ఎకరాసగటుదిగుబడిని పెంపొందించేనిమిత్తం చెరకుపంట అభివృద్ధి పథకం క్రింద వుత్పత్తిదారులకు సాంకేతిక పరిజ్ఞానంనలిగించడానికి చెరకు పండించే ప్రాంతాలలో తి వతర వైద్యవిధానాలను ప్రదర్శించుచూపడానికి ఉపకరిస్తాయి. రాష్ట్రంలో ఆరు జిల్లాలలోగల ఆరు చక్కెరఫ్యాక్టరీ ప్రాంతాలలో ఆరు చెరకుగడ అనుసంధాన కేంద్రాలున్నాయి. ఇవి ప్రదర్శక పరిశోధనా కేంద్రాలుగా ఉపయోగపడుతున్నాయి.

1970-71 నాటికి ఎకరా సగటు దిగుబడిని 31.16 టన్నులనుంచి 36.24 టన్నులకు పెంచించడ ద్వారా 2.70 లక్షల ఎకరాల విస్తీర్ణంలో 15 లక్షల టన్నుల మేరకు అదనంగా చెరకుగడను ఉత్పత్తి చేయడం ఈ పథకం ముఖ్యోద్దేశం. ఈ పథకాన్ని అమలుపరచడం వల్ల రాష్ట్రంలో 1950 51లో 25.25 టన్నులు ఉన్న ఎకరా సగటు దిగుబడి 1965-66లో 31.61 టన్నులకు పెరిగింది.

ప్రత్తి

పనస్థిత ప్రత్తిసాగు అభివృద్ధిపథకం క్రింద విస్తృతంగానూ. తీవ్రతరంగానూ వైద్యవిధానాలను అవలంభించడద్వారా వాలుగవ ప్రణాళిక కాలంలో అదనంగా 1.11 లక్షల బేళ్ళ ప్రత్తిని ఉత్పత్తి చేయడానికి తలపెట్టారు.

పంటకోత తరువాత పరిశుభ్రతలో రెండవపైరుగా పి. 216 ఎఫ్ రకం ప్రత్తి పండించడం బాగాటికి పెరుగుతున్నది. 1967-68లో 82,000 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రత్తిరకాన్ని పండించడానికి ప్రతిపాదించారు. వాలుగవ ప్రణాళిక కాలంలో మొత్తం 1.60 లక్షల ఎకరాలలో పి. 216 ఎఫ్ రకం ప్రత్తి పండించడానికి ఉద్దేశించారు. ఫ్యాకేజ్ పథకంక్రింద రైతులకు మొక్కల పంపిణీ రసాయినికాలనూ. పాధన సామగ్రినీ సబ్సిడీ ధరలకు విక్రయించడం. నత్రజని ఎరువుల ప్రత్యేక కోటాలుఇవ్వడంవంటి ప్రోత్సాహక చర్యలు తీసుకుంటున్నారు.

వరిగళ్ళలో రెండవపంటగా పండించిన ఈవాణిజ్య పైరువల్ల రైతులు [illegible] కనీసం రూ. 500లు మొదలు రూ. 1,000లవరకు లాభంగడిస్తున్నారు.

సీలాండ్ ప్రత్తిసేద్యంకూడాబాగా ప్రచారం పొందుతున్నది. కర్నూలు జిల్లాలో తుంగభద్ర పాకెట్లు ప్రాంతంలో ప్రస్తుతం 5756 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రత్తిరకంపండించారు. వాలుగవ ప్రణాళిక ముగింపునాటికి 5,000 ఎకరాల విస్తీర్ణంలో సీలాండ్ ప్రత్తిపండించడానికి ప్రతిపాదించారు. ప్యాకేజ్ పథకం క్రింద వివిధ ప్రోత్సాహకచర్యలు తీసుకుంటున్నారు.

పొగాకు

విదేశాలకు ఎగుమతిచేసే ముఖ్యమైన ఎఫ్.సి.వి. పొగాకురకాలకురాష్ట్రంలో పండిస్తున్నారు. విదేశమారకం క్రింద యేటా దాదాపు రు. 25కోట్లు లభిస్తున్నది. ఇదిగాక బీడీలు,సిగరెట్లు మొదలైనవాటికి ఉపయోగించే అనేక ఇతర పొగాకు రకాలనుకూడా రాష్ట్రంలో పండిస్తారు. రాష్ట్రంలో ఎఫ్.సి.వి.రకం పొగాకు 180 మిలియన్ పౌండ్ల మేరకు ఇతరరకాల పొగాకు 880 మిలియన్ పౌండ్ల మేరకు ఉత్పత్తిఅవుతుంది. వాల్గవ ప్రణాళికాంతం నాటికి ఎఫ్.సి.వి. రకం పొగాకు ఉత్పత్తిని 250 మిలియన్ పౌండ్లకు పెంచడానికి తలపెట్టారు.

జనుము, మెస్తా

మెస్తాను "భీమిలిపట్నం జనుము" అనికూడా అంటారు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన వాణిజ్యపంట దాదాపు 2.40 లక్షల ఎకరాల విస్తీర్ణంలో దీన్ని పండిస్తారు. సగటుత్పత్తి అంచనా 4.90 లక్షలబేళ్లు. ఈఉత్పత్తి వల్ల రాష్ట్రంలోని మిలుల అవసరాలు తీరడమేగాకుండా దేశీయ 1.5 లక్షల బేళ్ళవార మిగులుతుందికూడా. దీనిని కలకత్తాకు రవాణాచేస్తున్నారు. తివర్తర వైద్యవిధానాలను అవలంబించి వాలుగవ ప్రణాళికలో దీని ఉత్పత్తిని 1.10 లక్షలబేళ్ళకు పెంచడానికి తలపెట్టారు.

1970-71 నాటికి ఎకరా సగటు దిగుబడిని 31.16 టన్నులనుంచి 36.24 టన్నులకు పెంచించడ ద్వారా 2.70 లక్షల ఎకరాల విస్తీర్ణంలో 15 లక్షల టన్నుల మేరకు అదనంగా చెరకుగడను ఉత్పత్తి చేయడం ఈ పథకం ముఖ్యోద్దేశం. ఈ పథకాన్ని అమలుపరచడం వల్ల రాష్ట్రంలో 1950 51లో 25.25 టన్నులు ఉన్న ఎకరా సగటు దిగుబడి 1965-66లో 31.61 టన్నులకు పెరిగింది